GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్మార్ట్ ఎడిషన్
AFTERNOON 2PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 79 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/- సోమవారం 21 అక్టోబర్ 2024

RNI No: APTEL/2023/87888 Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం: సీఎం చంద్రబాబు

## విధి నిర్వహణలో చాలా మంది పోలీసుల ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.



విజయవాడ,అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్): విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు."ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం.

ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు. శాంతిభద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీలేదు. పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత. పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం. ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం. 2014-2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం. కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు వెచ్చించాం. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60కోట్లు ఖర్చుపెట్టాం. రూ.27కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్మెంట్ కొనుగోలు చేశాం. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించాం.





### సర్వే రాళ్లపై బొమ్మలకు తగలేసి.. సీసీ కెమెరాలకు రూ.700కోట్లు ఇవ్వలేకపోయారు..

సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు దీటైన పోలీసు వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విశాఖపట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం. కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం. దిశ పేరుతో వాహనాలకు రూ.16కోట్లు, కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించాం. తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం. గత ప్రభుత్వం కక్ష సాధింపులే పనిగా పెట్టుకుంది. రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేదే పోలీసు వ్యవస్థ. సర్వే రాళ్లపై బొమ్మ కోసం రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి జగన్. సీసీ కెమెరాల కోసం మాత్రం రూ.700 కోట్లు ఇవ్వలేకపోయారు. నేరాల తీరు మారుతోంది.. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి" అని చంద్రబాబు సూచించారు.

# అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం: సీఎం రేవంత్ రెడ్డి

## శాంతి భద్రతలు, నిఘా విషయంలో రాష్ట్ర పోలీసుల పాత్ర కీలకమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



హైదరాబాద్, అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్): శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్రెడ్డి ప్రకటించారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు."పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరుతున్నా. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారు.తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు" అని రేవంత్రెడ్డి తెలిపారు.

### అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత: డీజీపీ జితేందర్

దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.

## రైతులకు గిట్టుబాటు ధర అందించాలనేదే మా ప్రభుత్వ సంకల్పం: మంత్రి తుమ్మల

### రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

ఖమ్మం, అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని గుర్రాలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈసారి పత్తి దిగుబడి తగ్గిందన్నారు. ఖమ్మం జిల్లాలో 17 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. జిల్లాలో 9 సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు."రైతులకు ఇబ్బంది లేకుండా రెవెన్యూ, మార్కెటింగ్ అధికారులే చూడాలి. అన్నదాతలను మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తప్పవు. రైతులు సంప్రదాయ పంటల నుంచి ఉద్యాన పంటల వైపు మళ్లాలి. పత్తి, మిర్చి స్థానంలో పామాయిల్ సాగు చేస్తే అధిక లాభం. పంటలకు గిట్టుబాటు ధర అందించాలనేదే మా ప్రభుత్వ సంకల్పం" అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



### ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం: కొండా సురేఖ

వరంగల్లోని ఎనుమాముల మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. రైతులు నాణ్యమైన పత్తి తెచ్చి గరిష్ట ధర పొందాలని ఆమె సూచించారు. మార్కెట్కు వచ్చిన ప్రతి బస్తా కొనుగోలు చేస్తామని తెలిపారు.

## తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసు.. సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

### తెదేపా కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి కేసుల్లో సోమవారం సుప్రీంకోర్టులో విచారణ సాగింది.

అమరావతి,అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్): తెదేపా కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి కేసుల్లో సోమవారం. సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా ధర్మాసనం విచారణ చేపట్టింది. రెండు కేసుల్లో వైకాపా నేతలు దేవినేని అవినాష్, జోగి రమేశ్ సహా పలువురి పిటిషన్లపై రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. కౌంటరు రిజాయిండర్ దాఖలు చేస్తామని నిందితుల తరఫు న్యాయవాదులు తెలిపారు. కొంత సమయం మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొన్న ఉపశమనం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. తదుపరి విచారణను ధర్మాసనం డిసెంబర్ 17కి వాయిదా వేసింది. అప్పటివరకు కొనసాగుతుందని పేర్కొంది



## కేటీఆర్ ఇంటి వద్ద భారీగా మోహరించిన పోలీసులు

### భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు.

హైదరాబాద్,అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్): భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బంజారాహిల్స్ నందినగర్ లోని ఆయన నివాసం వద్దకు పోలీసులు చేరుకున్నారు. గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళన దృష్ట్యా ముందస్తు చర్యలు చేపట్టారు. పలువురు భారాస నేతల ఇళ్ల వద్ద కూడా పోలీసులు భారీగా మోహరించారు. మరోవైపు గ్రూప్-1 పరీక్షలకు సర్వం సిద్ధమైంది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు పరీక్షలు జరగనున్నాయి. 1.30కు అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు అధికారులు తెలిపారు.



## మహిళ హత్య కేసు.. వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్కు 14 రోజుల రిమాండ్

వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్కు మరో 14 రోజుల రిమాండ్ విధించారు. వెలగపూడిలో మహిళ హత్య కేసులో ఆయన నిందితుడిగా ఉన్నారు.



అమరావతి, అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్): వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్కు మరో 14 రోజుల రిమాండ్ విధించారు. వెలగపూడిలో మహిళ మరియమ్మ హత్య కేసులో ఆయన నిందితుడిగా ఉన్నారు. కస్టడీ ముగిశాక ఆయన్ను పోలీసులు మంగళగిరి కోర్టులో ప్రవేశపెట్టారు. నవంబర్ 4 వరకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం సురేష్ను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.

## కారు నుంచి అకస్మాత్తుగా మంటలు

### తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ వద్ద రోడ్డుపై వెళ్తున్న కారు నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.

చంద్రగిరి, అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ వద్ద రోడ్డుపైవెళ్తున్న కారు నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. మంటలు రాగానే అందులోని ప్రయాణికులు గమనించి కారు దిగిపోవడంతో ప్రాణాపాయం తప్పింది. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రాజమహేంద్రవరానికి చెందిన కుటుంబం గోల్డెన్ టెంపుల్ నుంచి స్వస్థలానికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1984 : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.
- 1833 : స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త, ఇంజనీరు, ఆవిష్కర్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ జననం (మ.1896).(చిత్రంలో)
- 1902 : భారత స్వాతంత్ర్య సమర యోధుడు అన్నాప్రగడ కామేశ్వరరావు జననం. (మ.1987)
- 1915 : పత్రికాసంపాదకుడు, కవి, పండితుడు విద్వాన్ విశ్వం జననం (మ.1987).
- 1920 : గాంధేయవాది తమనపల్లి అమృతరావు జననం (మ.1989).
- 1947 : అమెరికాలోని భారతీయ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు జననం.
- 1967 : మాజీ భారతీయ క్రీడాకారిణి అశ్వని నాచప్ప జననం.
- 1996 : భారతీయ చిత్రకారుడు పాకాల తిరుమల్ రెడ్డి మరణం (జ.1915).
- 2005 : విజ్ఞానశాస్త్ర రచయిత, బాలసాహిత్యవేత్త మహీధర నళినీమోహన్ మరణం (జ.1933).


సంస్మరణ దినోత్సవం.


ఆల్‌ఫ్రెడ్


కామేశ్వరరావు


విద్వాన్ విశ్వం


నోరి దత్తాత్రేయుడు



అశ్వని నాచప్ప


తిరుమల్ రెడ్డి


మహీధర నళినీమోహన్

## ఆ విషయంలో భయం.. అందుకే హిందీ మాట్లాడను: సమంత

'సిటాడెల్: హనీ బన్నీ' కోసం సమంతను మొదట తీసుకోవాలని అనుకోలేదని దర్శకుడు అన్నారు. దీనిపై సమంత స్పందించారు.



సమంత, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ'. అమెజాన్ ప్రైమ్ వేదికగా నవంబర్ 7 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈనేపథ్యంలో టీమ్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ సిరీస్ పై ఆసక్తిని పెంచుతోంది. తాజాగా నటీనటులతో పాటు సిరీస్ దర్శకులు రాజ్ అండ్ డీకే ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సిరీస్లో కథానాయికగా మొదట సమంతను అనుకోలేదని దర్శకుడు అన్నారు. "ది ఫ్యామిలీ మ్యాన్-2' చిత్రీకరణ సమయంలో సిటాడెల్ స్క్రిప్ట్ దశలోనే ఉంది. అందుకే మేము సమంతకు దీని గురించి చెప్పలేదు. ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాక హీరోగా వరుణ్ను ఎంపిక చేశాం. కథానాయికగా ఎవర్ని తీసుకోవాలని ఆలోచించాం. వరుణ్ హిందీ మాట్లాడతాడు కాబట్టి కథానాయిక కూడా హిందీ మాట్లాడేవారైతే బాగుంటుందనుకున్నాం. 'ది ఫ్యామిలీ మ్యాన్-2' సమయంలో సమంత హిందీ మాట్లాడలేదు. అందుకే ఆమెను కాకుండా మరొకరిని తీసుకోవాలనుకున్నాం. అయితే ఒక రోజు సమంత హిందీలో మాట్లాడడం చూసి ఆశ్చర్యపోయాం. అంత స్పష్టంగా ఎలా మాట్లాడిందో అర్థం కాలేదు. వెంటనే ఆమెతోనే సిరీస్ చేయాలని భావించాం" అన్నారు. ఇక ఈ వ్యాఖ్యలపై సమంత స్పందిస్తూ.. 'హనీ(సిటాడెల్లో సమంత పాత్ర)కు హిందీ బాగా వచ్చు. ఈ విషయాన్ని మీరు గుర్తించలేకపోయారు. కాకపోతే ఉచ్చారణలో లోపాలుంటాయేమోనన్న భయంతో నేను వేదికపై హిందీలో మాట్లాడను' అన్నారు.

### నా మైండ్లోకి వచ్చిన హీరోయిన్ ఆమెనే..

ఇక ఇదే ఇంటర్వ్యూలో వరుణ్ మాట్లాడుతూ సమంతపై ప్రశంసలు కురిపించారు. 'సిటాడెల్' స్క్రిప్ట్ తన వద్దకు రాగానే ఇందులో హీరోయిన్గా సమంత అయితే బాగుంటుందని అనుకున్నట్లు చెప్పారు. 'దర్శకులతో దీని గురించి చర్చించినప్పుడు నా మైండ్లోకి వచ్చిన మొదటి హీరోయిన్ సమంతనే. ఆమె అయితే ఈ పాత్రకు పూర్తి న్యాయం చేయగలరనిపించింది. ఆమె ఇందులో భాగమైతే ప్రాజెక్ట్ మరింత పెద్దదవుతుందనుకున్నాం. అనుకున్నట్లే ఆమెను ఎంపిక చేశాం. ఇందులో మా ఇద్దరి కెమిస్ట్రీ బాగుంది' అని చెప్పారు. యాక్షన్ థ్రిల్లింగ్ వెబ్ సిరీస్ గా 'సిటాడెల్: హనీ బన్నీ' రూపొందింది. ఇందులో సమంత హనీ పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల దీని ట్రైలర్ విడుదల చేయగా మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. బాలీవుడ్ ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపించారు. సిరీస్ విడుదల కోసం వేచిచూస్తున్నట్లు చెప్పారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

## 'గేమ్ ఛేంజర్'.. నేను ఆ ఉద్దేశంతో మాట్లాడలేదు: క్లారిటీ ఇచ్చిన నాగవంశీ

సంక్రాంతికి ఈసారి పెద్దగా పోటీ ఉండదనే కామెంట్స్పై నిర్మాత నాగవంశీ క్లారిటీ ఇచ్చారు. తన వ్యాఖ్యలను కొందరు తప్పుదోవ పట్టించారని అసహనం వ్యక్తం చేశారు.



సంక్రాంతికి విడుదల కానున్న సినిమాలపై ఇటీవల నిర్మాత నాగవంశీ చేసిన కామెంట్స్ వైరల్గా మారిన సంగతి తెలిసిందే. 'సంక్రాంతికి పోటీ ఉండదు' అని చేసిన వ్యాఖ్యలపై తాజాగా ఆయన క్లారిటీ ఇచ్చారు. తన కామెంట్స్ను కొందరు తప్పుదోవ పట్టించారని అసహనం వ్యక్తం చేశారు."సంక్రాంతికి ఆరు సినిమాలు వస్తాయి కదా.. పోటీ ఎక్కువగా ఉంటుందా..? అని అడిగిన ప్రశ్నకు నేను సమాధానం చెప్పాను. ఈసారి అన్ని సినిమాలు రావు. వచ్చినా.. పెద్దగా కాంపిటీషన్ ఉండదు అన్నాను. ఆ కామెంట్స్ను సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించారు. 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి వస్తుందని.. ఆ సినిమా మాకు పోటీ కాదని చెప్పినట్లు క్రియేట్ చేశారు. ఇందులో ఏమైనా అర్థముందా?. ఈసారి సంక్రాంతికి ఆరు సినిమాలు రావు.. మూడు వస్తాయి. ఇలా విడుదలవడం ఇండస్ట్రీలో సహజమే. నేను ఇచ్చిన ఈ స్టేట్మెంట్ను సోషల్ మీడియాలో వాళ్లకు అనుకూలంగా రాసుకున్నారు. ఒక ప్రొడ్యూసర్గా నేను మరొకరి సినిమా హిట్ కాకూడదని ఎందుకు కోరుకుంటాను?. తర్వాత నేను కూడా ఆ హీరోతో పనిచేయాల్సి వస్తుంది. కదా.. ఈ విషయాన్ని ఎందుకు అర్థం చేసుకోలేరు" అని అసహనం వ్యక్తం చేశారు.రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో ప్రచారంలో భాగంగా ఇటీవల ఇందులోని 'రా మచ్చా..' పాటను విడుదల చేశారు. తాజాగా ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టించడమే కాకుండా.. గ్లోబల్ స్థాయిలో మెరుస్తోంది. దక్షిణా కొరియా సింగర్, డ్యాన్స్ కొరియోగ్రాఫర్ పార్క్ మిన్ తన బృందంతో కలిసి ఈ పాటకు స్టెపులేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్గా గా మారింది. ఇది చూసిన వారంతా 'విడుదలకు ముందే ఈ సినిమా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది' అని కామెంట్ చేస్తున్నారు.'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె. సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. దీపావళికి దీని టీజర్ వచ్చే అవకాశం ఉంది.

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

## ఆ సిరీస్ ఓటమికి కారణం నేనే: ధోనీ గత వ్యాఖ్యలు వైరల్

జట్టు విజయాలు సాధించినప్పుడు క్రెడిట్ను తీసుకోవడమే కాకుండా.. ఓటమిపాలైనప్పుడు కూడా అంతే బాధ్యతగా ముందడుగు వేయాలి. గతంలో ధోనీ ఇలానే చేశాడు. ఇప్పుడు ఆ బాటలో రోహిత్ కూడా వెళ్లడం విశేషం.




న్యూజిలాండ్తో తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్ లో 46 పరుగులకే భారత్ ఆలౌటైన సంగతి తెలిసిందే. రెండో ఇన్నింగ్స్లో రాణించినా.. ఓటమి మాత్రం తప్పలేదు. వర్షం కారణంగా బెంగళూరు పిచ్ తొలుత పేస్ బౌలర్లకు సహకరించింది. కానీ, టాస్ నెగ్గిన భారత కెప్టెన్ రోహిత్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఆ నిర్ణయం పూర్తిగా తప్పైందని.. దానికి కారణం తానేనని మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్లో హిట్మ్యాన్ వ్యాఖ్యానించాడు. తొలి ఇన్నింగ్స్ బ్యాటర్ల ఘోర వైఫల్యాన్ని ఇతరులపై నెట్టేయకుండా బాధ్యత తీసుకున్న రోహిత్పై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇదే సమయంలో ధోనీ గతంలో చేసిన వ్యాఖ్యలను అభిమానులు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ధోనీలా రోహిత్ కూడా జట్టు ఓటమికి బాధ్యత తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇంతకీ ధోనీ ఏమన్నాడు? ఏ సిరీస్లో అలాంటి వ్యాఖ్యలు చేశాడంటే? ధోనీ నాయకత్వంలోని టీమ్ ఇండియా 2011-12 సీజన్లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. నాలుగు టెస్టుల సిరీస్లో ఘోర ఓటమిని భారత్ చవిచూసింది. జట్టులో సీనియర్లు ఉన్నా ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. ఈ క్రమంలో తమ ఓటమికి నైతికంగా తనదే బాధ్యత అని వ్యాఖ్యానించిన ధోనీ సీనియర్ క్రికెటర్లను వెనకేసుకొచ్చాడు. "ఆసీస్ చేతిలో ఓటమికి నేనే బాధ్యుడిని. ఈ జట్టుకు నాయకుడిగా వ్యవహరించా. కాబట్టి, సిరీస్ కోల్పోవడానికి ప్రధాన కారణం కూడా నేనే. అందుకే, నన్ను నేను నిందించుకుంటున్నా. ఈ సిరీస్లో సీనియర్లు కూడా గొప్పగా రాణించలేకపోయారు. అయితే, వారు ఆడిన విధానంలో ఎలాంటి పొరపాటు లేదు. వారికి ఎంతో అనుభవం ఉంది. వాటన్నింటినీ కుర్రాళ్లతో పంచుకుంటూ ఉంటారు. రాబోయే ఇంగ్లండ్ సిరీస్లో సీనియర్లను పక్కన పెట్టాలనే సూచనలు వస్తున్నాయి. ఇలాంటి విషయంపై చాలా జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. వారి అనుభవాన్ని తక్కువ చేయడానికి లేదు" అని ధోనీ వ్యాఖ్యానించాడు. ఆస్ట్రేలియాపై అద్భుత రికార్డులు ఉన్న రాహుల్ ద్రావిడ్, వీవీఎస్ లక్ష్మణ్ కూడా ఆ పర్యటనలో ఉత్తమ ప్రదర్శన చేయలేకపోయారు. వారిద్దరికి అదే చివరి పర్యటన కావడం గమనార్హం.

### ధోనీని సమం చేసిన రోహిత్

కెప్టెన్గా ధోనీ 60 టెస్టు మ్యాచుల్లో భారత జట్టును నడిపించాడు. ఇందులో 27 విజయాలు సాధించగా.. 18 ఓటములు, 15 డ్రాగా ముగిశాయి. ఓడిపోయిన 18 మ్యాచుల్లో 15 విదేశాల్లోనే కావడం గమనార్హం. స్వదేశంలో మూడు మ్యాచుల్లో భారత్ ఓడింది. ఇప్పుడు కివీస్ చేతిలో ఓటమితో రోహిత్ శర్మ ఓ అనవసరపు రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. స్వదేశంలో 12 ఏళ్ల తర్వాత ఒక క్యాలెండర్ ఇయర్లో రెండు టెస్టులను ఓడిపోవడం ఇదే మొదటిసారి. ఈ ఏడాది జనవరిలో ఇంగ్లండ్ చేతిలో భారత్కు పరాజయం ఎదురైన సంగతి తెలిసిందే. అదేవిధంగా స్వదేశంలో మూడు టెస్టుల్లో ఓడిపోయిన సారథుల జాబితాలోనూ రోహిత్ చేరాడు. గతంలో ఎంఎస్ ధోనీ, సౌరభ్ గంగూలీ, సచిన్, బిషన్ సింగ్ బేడీ కూడా మూడేసి టెస్టుల్లో ఓడిపోయారు. రోహిత్ ఇప్పటి వరకు మొత్తం 20 టెస్టుల్లో జట్టుకు నాయకత్వం వహించగా.. 12 మ్యాచుల్లో గెలిపించాడు. ఐదింట్లో ఓడిపోగా.. మూడు డ్రాగా ముగిశాయి.

## అంధం..

మనం ఇంట్లో ఉల్లిపాయ లేకుండా వంట పూర్తి చేయలేం. వంటకు రుచిని ఇవ్వడమే కాకుండా ఉల్లిపాయలో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఉల్లిపాయలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఉల్లిపాయలో విటమిన్ సి, కొల్లాజన్, ఫోలెట్, క్రోమియం వంటి పోషకాలు ఉన్నాయి. పచ్చి ఉల్లిపాయ గుండె ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. అయితే, ఉల్లిపాయ కోసిన తర్వాత.. దాని మీద ఉన్న పొట్టును మనం తీసి పారేస్తుంటాం. అయితే, ఉల్లిపాయలోనే కాదు పొట్టులో కూడా ఎన్నో పోషకాలు ఉన్నాయి.ఉల్లి రసం లేదా, ఉల్లి నూనె వల్ల కలిగే ప్రయోజనాలు గురించి మనకు ఇప్పటికే తెలుసు. జుట్టు, చర్మ రక్షణలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. అయితే, ఉల్లిపాయ పొట్టు కూడా జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. ఉల్లి పొట్టుతో టోనర్ తయారు చేసుకోవచ్చు. ఇది కేశ సంరక్షణకు ఎంతగానో మేలు చేస్తుంది. జుట్టును బలోపేతం చేయడమే కాకుండా పొడవుగా కూడా చేస్తుంది. ఉల్లి పొట్టులో టోనర్ ఎలా తయారు చేసుకోవచ్చో ఇక్కడ తెలుసుకుందాం.



## ఉల్లిపాయ పొట్టులో సూపర్ మ్యాటర్.. ఇలా వాడితే వద్దన్నా జుట్టు పెరుగుతుంది..



### జుట్టుకు ఉల్లిపాయ పొట్టుతో ప్రయోజనాలు..




విటమిన్ ఎ, సి, ఇ ఉల్లిపాయ తొక్కలలో లభిస్తాయి. అంతేకాకుండా ఉల్లిపాయ పొట్టులో ఫ్లేవనాయిడ్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి జుట్టుకు మేలు చేస్తాయి. జుట్టు పొడవు పెరగడం ఆగిపోయినట్లయితే, ఉల్లి పొట్టుతో తయారు చేసిన టోనర్ సహాయంతో జుట్టు పెరుగుదలను ప్రోత్సహించవచ్చు. అంతేకాకుండా తెల్ల జుట్టును నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బోలెడు ప్రయోజనాలు ఉన్న ఉల్లిపొట్టుతో టోనర్ ఎలా తయారు చేసుకోవాలో ఓ లుక్కేద్దాం.

### టోనర్ చేయడానికి కావాల్సిన పదార్థాలు..



నీళ్లు - ఒక గ్లాస్
కలబంద గుజ్జు - 1 గిన్నె
ఉల్లిపాయ పొట్టు - 1 పెద్ద గిన్నె నిండా తీసుకోండి
బియ్యం - 2 టేబుల్ స్పూన్లు
గులాబీ రేకులు - 2 గిన్నెలు
మందారం - 1 గిన్నె
మెంతులు - 2 స్పూన్లు
రోజ్మేరీ నూనె - 2-4 చుక్కలు

### తయారీ విధానం, వాడకం..



ముందుగా డీప్ పాన్ తీసుకుని అందులో కలబంద గుజ్జు, ఉల్లిపాయ పొట్టు, బియ్యం, గులాబీ రేకులు, మందార పువ్వు రెబ్బలు, మెంతులు వేసి నీళ్లతో పాటు బాగా మరిగించాలి.

- నీటి రంగు చిక్కబడే వరకు తక్కువ మంట మీద నీటిని మరిగించాలి.
- నీళ్లు మరిగిన తర్వాత.. వడగట్టి సీసాలో పోసుకోండి.
- ఇక, ఉపయోగించే ముందు, అందులో 2 నుంచి 4చుక్కల రోజ్మేరీ నూనె వేసి బాగా కలపాలి.
- ఉల్లిపాయ తొక్కలతో తయారు చేసిన హెయిర్ గ్రోత్ టోనర్ రెడీ. దీనిని మీరు స్నానానికి 1 గంట ముందు లేదా రాత్రి పడుకునే ముందు అప్లై చేసి, ఆపై మీ జుట్టును వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత తడి లేకుండా పొడి టవల్లో శుభ్రం చేసుకోవాలి.
- ఇలా వారానికి రెండు నుంచి మూడు సార్లు అప్లై చేస్తే మంచి ఫలితాలుంటాయని నిపుణులు చెబుతున్నారు.

### మందారంతో జుట్టుకు ప్రయోజనాలు..



మందార పువ్వు జుట్టుకు చాలా ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇందులో కెరాటిన్‌ను ఏర్పరిచే అమైనో ఆమ్లాలు జుట్టుకు మెరుపు, బలాన్ని ఇస్తాయి. మందారం పువ్వుల్ని హెయిర్ మాస్క్‌గా కూడా ఉపయోగించవచ్చు. అంతేకాకుండాఇంట్లో మందార పువ్వు నూనెను కూడా తయారు చేసుకోవచ్చు. మందారం నూనెను స్కాల్ప్, జుట్టుకు నేరుగా అప్లై చేయడం వల్ల పెరుగుదలకు మంచి ఫలితాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

### ఉల్లి పొట్టుతో ఇతర ప్రయోజనాలు..



ఉల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఇవి కండరాల నొప్పుల్ని తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఉల్లిపొట్టును బాగా మరిగించి.. దాన్ని ఫిల్టర్ చేసి.. నిద్ర పోయే ముందు టీలా తాగితే మంచి ఫలితాలు ఉంటాయి.

- ఉల్లి పాయ పొట్టులో నిద్ర లేమితో బాధపడేవారికి మంచి ఔషధం. ఉల్లిపొట్టుతో తయారు చేసిన టీ తాగితే.. నిద్ర లేమి సమస్య తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.
- ఉల్లిపాయ పొట్టులో విటమిన్ ఏ, సి ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఉల్లి పొట్టును నీటిలో బాగా మరిగించి.. రంగు మారిన తర్వాత వడకట్టి.. తేనె వేసుకుని టీలా తాగితే మంచిదంటున్నారు నిపుణులు.

గమనిక.ఇది సోషల్ సమాచారం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించాం. వ్యక్తుల ఆరోగ్యాన్ని బట్టి ఫలితాలుంటాయి. వీటిని పాటించేముందు.. సంబంధిత నిపుణుడిని సంప్రదించడం శ్రేయస్కరం. అలాగే, హెల్తీ లైఫ్ స్టైల్, సరైన ఆహారం కూడా తీసుకోవడం మీ ఆరోగ్యానికి ఎంతో మేలు.